

ఎన్‌సీసీ బృందంతో జేఎన్‌టీయూ కాలేజీ అధికారులు

## ఎన్‌సీసీ నేవీ వింగ్ స్థాపనకు జేఎన్‌టీయూలో తనిఖీ

హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో నేషనల్ క్యాడెట్ కార్ప్ (ఎన్‌సీసీ) నావల్ వింగ్ స్థాపన కోసం క్యాంపస్ కళాశాలలో ఎన్‌సీసీ అధికారులు సంస్థాగత తనిఖీ నిర్వహించారు. నావల్ ఎన్‌సీసీ నుంచి వచ్చిన పీవోసీఓఎం సాయి సుమంత్, గర్ల్ క్యాడెట్ ఇన్‌స్ట్రక్టర్ నేహా ఝూ తదితరుల బృందం జేఎన్‌టీయూకు రాగా, కళాశాలలోని వసతుల గురించి ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రఘురాం, ఎన్‌సీసీ కో ఆర్డినేటర్ సైదానాయక్ తదితరులు ఎన్‌సీసీ బృందానికి వివరించారు. జేఎన్‌టీయూలోని సౌకర్యాలపై ఎన్‌సీసీ అధికారుల బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్‌సీసీ శిక్షణ ద్వారా విద్యార్థులకు లీడర్‌షిప్ డెవలప్‌మెంట్, క్రమశిక్షణ అలవడుతుందన్నారు.

## జేఎన్‌టీయూను సందర్శించిన నేవీ అధికారులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: నేవీ అధికారులు సోమవారం జేఎన్‌టీయూను సందర్శించారు. ఎన్‌సీసీ నేవీ విభాగం ఏర్పాటుకు కళాశాల అధికారులు దరఖాస్తు చేయగా వారు సదుపాయాలను పరిశీలించేందుకు సందర్శించారు.



సదుపాయాలను పరిశీలిస్తున్న నేవీ అధికారులు. చిత్రంలో ప్రిన్సిపల్ నరసింహారెడ్డి

మైదానం, ఎన్ఎస్‌సీ పరేడ్లు నిర్వహించడానికి ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నేవీ అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ శ్రీకాంత్, బాలికల క్యాడెట్ ఇన్‌ఛార్జి నేహా ఝూ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రఘురాం, ఎన్‌సీసీ కో-ఆర్డినేటర్ సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీతో నాయకత్వ లక్షణాలు



### యూనివర్సిటీని సందర్శించిన ఎన్‌సీసీ అధికారులు

బాలానగర్: ఎన్‌సీసీతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అలవడతాయని, దేశ సేవ చేసేందుకు అవకాశం కలుగుతుందని జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ జీవీ నరసింహారెడ్డి అన్నారు. ఎన్‌సీసీ అధికారి ఎల్.శ్రీకాంత్ సమక్షంలో నావల్ ఎన్‌సీసీ యూనిట్ నుంచి బి.సాయి సుమంత్, గర్ల్ క్యాడెట్ ఇన్‌స్ట్రక్టర్ నేహా ఝూతో కలిసి కళాశాలలో యూనిట్ స్థాపనకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ.రఘురామ్, ఎన్‌సీసీ కోఆర్డినేటర్ ఎల్.సైదా, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ఎన్.ఎస్.దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌సీసీ బృందంతో జేఎన్‌టీయూ కాలేజీ అధికారులు

ఎన్‌సీసీ నేవీ వింగ్ స్థాపనకు జేఎన్‌టీయూలో తనిఖీ

హైదరాబాద్ సిటీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో నేషనల్ క్యాడెట్ కార్ప్ (ఎన్‌సీసీ) నావల్ వింగ్ స్థాపన కోసం క్యాంపస్ కళాశాలలో ఎన్‌సీసీ అధికారులు సంస్థాగత తనిఖీ నిర్వహించారు. నావల్ ఎన్‌సీసీ నుంచి వచ్చిన పీవోసీఓఎం సాయి సుమంత్, గర్ల్ క్యాడెట్ ఇన్‌స్ట్రక్టర్ నేహా ఝూ తదితరుల బృందం జేఎన్‌టీయూకు రాగా, కళాశాలలోని వసతుల గురించి ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రఘురాం, ఎన్‌సీసీ కో ఆర్డినేటర్ సైదానాయక్ తదితరులు ఎన్‌సీసీ బృందానికి వివరించారు. జేఎన్‌టీయూలోని సౌకర్యాలపై ఎన్‌సీసీ అధికారుల బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్‌సీసీ శిక్షణ ద్వారా విద్యార్థులకు లీడర్‌షిప్ డెవలప్‌మెంట్, క్రమశిక్షణ అలవడుతుందన్నారు.